# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL   ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి   గురువారం 09-01-2025   సంపుటి : 06   సంచిక : 936   పేజీలు : 8   వెల : రూ 3-00



### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ఏపి మంత్రి భేటీ

న్యూఢిల్లీ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మంత్రి రాం ప్రసాద్ రెడ్డి భేటీ అయ్యారు. పలు అంశాలను కేంద్రం దృష్టి కి తీసుకెళ్లి పరిష్కారానికి సహకారం కోరారు. సుమారు 45 నిమిషాలు రవాణా అంశాలపై కేంద్ర మంత్రితో రాంప్రసాద్ రెడ్డి సుదీర్ఘ చర్చ జరిపారు. కడప నుండి రాయచోటి వరకు 4 లేన్ల రహదారిని మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజంపేట - రాయచోటి - కదిరి రహదారి - రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారి జాతీయ రహదారిగా మెరుగుపరచండి. రాయచోటిలో రోడ్ల విస్తరణ గ్రామాలు, మండల కేంద్రాలు, జిల్లా హెడ్ క్వార్టర్స్ మధ్య మెరుగైన కనెక్టివిటీని సులభతరం చేసేందుకు సెంట్రల్ రోడ్‌న్ఫ్రాస్ట్రక్చర్ నిధుల ద్వారా పనులకు అనుమతులు కోరారు.


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్, B.A.LL.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787


# నా ప్రేమాభిమానాలు చూపించే సమయం వచ్చింది

ప్రధానిగా నరేంద్ర మోటీ





విశాఖపట్టణం, జనవరి 8 మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని మరోసారి గుర్తు చేశారు ప్రధాని మోదీ.'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి.' అని ప్రధాని మోదీ అన్నారు.ప్రధాని తర్వాత పర్యటనలో రెండో రోజు జనవరి 9న ఉదయం 10 గంటలకు భువనేశ్వర్‌లో 18వ ప్రవాసీ భారతీయ దివస్ (ఖఃఆ) సదస్సును ప్రారంభించనున్నారు. గ్రీన్ ఎనర్జీ, సుస్థిర భవిష్యత్తును ప్రోత్సహించే ప్రయత్నానికి మరో ముఖ్యమైన ముందడుగు వేయనున్నారు. ప్రవాసీ భారతీయ దివస్ (ఖఃఆ) అనేది భారత ప్రభుత్వం ఫ్లాగ్‌షిప్ ఈవెంట్. ఇది విదేశీయులు, భారతీయులతో కనెక్ట్ అవ్వడానికి, ఒకరితో ఒకరు పరస్పరం సంభాషించడానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుంది. ఒడిశా ప్రభుత్వ భాగస్వామ్యంతో 18వ ప్రవాసీ భారతీయ దివస్ కాన్ఫరెన్స్ భువనేశ్వర్‌లో జనవరి 8 నుంచి 10, 2025 వరకు జరుగుతోంది. ఈ ప్రవాసీ భారతీయ దివస్ కాన్ఫరెన్స్ థీమ్ "అభివృద్ధి చెందిన భారతదేశానికి విదేశీ భారతీయుల సహకారం". ఖఃఆ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యేందుకు 50కి పైగా వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో ఎన్ఆర్ఐలు హాజరవుతున్నారు.

# మోడీకి ఘన స్వాగతం

కీలక ప్రాజెక్టులకు శంకుస్థాపన

సాగరతీరం..జన సంద్రం



విశాఖపట్టణం, జనవరి 8అశేష జనవాహని మధ్య సాగరతీరంలో ప్రధానమంత్రి మోదీ రోడ్‌షో సాగింది. ఈ రోడ్‌షోలో ప్రధానితోపాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. విశాఖలోని సిరిపురం జంక్షన్ నుంచి ఆంధ్రాయూనివర్శిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్ వరకు సాగిందీ యాత్ర. దారి పొడవున భారీగా తరలి వచ్చిన జనం ముగ్గురు నేతలపై పూలుజల్లి ఘన స్వాగతం పలికారు. విశాఖ నగరం మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ నినాదాలతో దద్దరిల్లింది. ఎన్నికల తర్వాత తొలిసారిగా విశాఖ వచ్చిన మోదీకి కూటమి ప్రభుత్వం ఘన స్వాగం పలికింది. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేకే కమిటీ వేసి జనాన్ని సమీకరించారు. పోలీసులు కూడా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. రోడ్డు షో జరిగే ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం నుంచే ఆంక్షలు విధించారు. భారీగా ట్రాఫిక్‌ను మళ్లించారు. రోడ్‌షో కంటే ముందు ఢిల్లీ నుంచి వచ్చిన ప్రధానమంత్రికి విశాఖలో గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతం పలికారు. ఐఎన్ఎస్ డేగాకు ముందే చేరుకున్న ముగ్గురు నేతలు మోదీని ఆహ్వానించారు. అక్కడి నుంచే నేరుగా సిరిపురం చేరుకున్న ప్రధానమంత్రి అక్కడ నుంచి రోడ్‌షోలో పాల్గొన్నారు. దాదాపు గంటపాటు సాగిందీ రోడ్‌షో. తర్వాత ఆంధ్రా యూనివర్శిటీ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. అక్కడే రూ.2 లక్షల కోట్లకుపైగా విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రైల్వే జోన్, పారిశ్రామిక హబ్, గ్రీన్ హైడ్రోజన్ హబ్, బల్క్ డ్రగ్ పార్క్‌లకు కూడా భూమి పూజ చేశారు.వర్చువల్‌గా విశాఖ రైల్వే జోన్ ప్రధాన కేంద్రం, పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, కృష్ణపట్నం ఇండస్ట్రియల్ నోడ్, గుంటూరు?బీబీనగర్, గుత్తి?పెండేకల్ రైల్వే లైన్ల డబ్లింగ్ పనులకు భూమిపూజ చేస్తారు. అదే వేదికపై చిలకలూరిపేట 6 లైన్ల బైపాస్ రోడ్డును జాతికి అంకితం చేస్తారు. విశాఖ పర్యటన ముగించుకున్న తర్వాత మోదీ భువనేశ్వర్ వెళ్లనున్నారు.

# మావోయిస్టుల నుంచి ముప్పు ..

## ఏపీ సీఎం చంద్రబాబు భద్రతలో కీలక మార్పులు

అమరావతి జనవరి 8ఏపీ సీఎం చంద్రబాబు భద్రతలో కీలక మార్పులు జరిగాయి. మావోయిస్టుల నుంచి ముప్పు ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌లో మార్పులు చేశారు. సీఎం భద్రతావలయంలోకి బ్లాక్ క్యాట్ కమాండోలు, ఎన్ఎస్‌జీ, ఎస్ఎస్‌జీ సిబ్బందికి అదనంగా ఇప్పుడు కౌంటర్ యాక్షన్ బృందాలు కూడా వచ్చి చేరాయి.భద్రత కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, సీఎం రక్షణ విషయంలో రాజీపడకుండా కౌంటర్ యాక్షన్ బృందంలోని ఆరుగురు కమాండోలు విధుల్లో ఉండనున్నారు. వీరు ప్రధాని భద్రతను పర్యవేక్షించే ఎస్‌పీజీ శిక్షణలో రాటుదేలారు. వీరికి ప్రత్యేక డ్రెస్ కోడ్‌నూ అమలు చేస్తున్నారు. నలుపు రంగు చొక్కా, ముదురు గోధుమ రంగు ప్యాంట్‌ను ధరిస్తారు. ఎమర్జెన్సీ టైమ్‌లో మొదటి వలయంలో ఉండే ఎన్ఎస్‌జీ, రెండో వలయంలో ఉండే ఎస్ఎస్‌జీ సిబ్బంది ముఖ్యమంత్రిని రక్షించి సురక్షిత ప్రాంతానికి తరలిస్తే.. బయట నుంచి దాడి చేసే వారిని సమర్థంగా ఎదుర్కోవడంపై కౌంటర్ యాక్షన్ టీమ్ దృష్టి సారిస్తుంది.

# ఇప్పటి దాకా ఒక లెక్క.. ఇప్పటి నుంచి మరో లెక్క

### : కార్యకర్తల సమావేశంలో వైఎస్ జగన్ వ్యాఖ్య

అమరావతి : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తల పట్ల కొంత నిర్లక్ష్యం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు జరిగింది ఒక లెక్క..ఇకపై జరిగేది మరో లెక్క అంటూ కార్యకర్తల్లో ధైర్యం నింపారు. జెండా మోసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని పేర్కొన్నారు.ఉమ్మడి నెల్లూరుజిల్లా స్థానిక ప్రజా ప్రతినిధులతో వైసీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటన చేయనున్నట్లు ప్రకటించారు. ప్రతి వారంలో మూడు రోజులు ఒక పార్లమెంటులో విడిది చేసి, ప్రతీ రోజు రెండు నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తలను కలుసుకుంటానని స్పష్టం చేశారు.మండల స్థాయి నుంచి బూత్ కమిటీల వరకు పార్టీ బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే ప్రజావ్యతిరేకతను మూట గట్టుకుందని ఆరోపించారు. ప్రజలకిచ్చిన హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదని తెలిపారు.

# అవసరమైన, అర్హత గల వ్యక్తులకు మాత్రమే రుణాలు మంజూరు చేయండి

### --జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 08-జిల్లాలోని బీసీ, ఈబీసీ వర్గాలకు చెందిన ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బ్యాంకర్లను సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బీసీల స్వయం సమృద్ధి రుణాల మంజూరుపై బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, యూబీఐ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సురేంద్ర గౌడ్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మనోహర్, బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ సుందర రాము తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బిసి, ఈ బీసీ వర్గాలకు వ్యవసాయం, రవాణా, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ సర్వీసులు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు మేరకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను సూచించారు. జిల్లాలో 2156 మంది బీసీలకు 45.84 కోట్ల రూపాయలను వివిధ పథకాల కింద రుణాలను అందించాలన్నారు. అలాగే ఈబీసీ వర్గాల 73 యూనిట్లకు 1.27 కోట్లు , కమ్మ కార్పొరేషన్ క్రింద 15 యూనిట్లకు 26 లక్షలు, రెడ్డి కార్పొరేషన్ కింద 45 యూనిట్లకు 78 లక్షలు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా 26 యూనిట్లకు 45 లక్షలు, బ్రాహ్మిన్ కార్పొరేషన్ కింద్ 10 యూనిట్లకు 17 లక్షల మేర స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. వీటన్నింటినీ పరిశీలించి అవసరమైన, అర్హత గల వ్యక్తులకు మాత్రమే రుణాలు మంజూరు చేయాలన్నారు. రుణాల మంజూరులో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ఖచ్చితమైన లబ్ధిదారులకే మంజూరు చేసేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. 21 నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న బీసీ వర్గాల వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో ఏపీఓబిఎంఎంఎస్ వెబ్సైట్లో ఈనెల16వ తేదీలోగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తిచేసి జిల్లాను టాప్ ఫైవ్ లో ఉంచాలన్నారు.

# కర్నూలు జిల్లాలో ఉప ముఖ్యమంత్రి పవన్ పర్యటన



×విభారే న్యూస్ కర్నూలు, ప్రతినిధి జనవరి, 08 : నేడు కర్నూలు జిల్లా పర్యటనకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రానున్నారు.. 9 వ తేదీన ఉ.11 గం.లకు గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి ఉ.11:45 గం.లకు కర్నూలు విమానాశ్రయం చేరుకుంటారు. ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి ఉ.11:50 గం.లకు హెలికాప్టర్ లో బయలుదేరి గణి సోలార్ పార్క్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్ ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించి మ.12:30 గం.లకు అప్పర్ రిజర్వాయర్ దగ్గర ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకుంటారు. అప్పర్ రిజర్వాయర్ హెలిప్యాడ్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.12:40 గం.లకు అప్పర్ ఇన్టేక్ వ్యూ పాయింట్ కు చేరుకుంటారు. మ.12:40గం.లనుండి మ.1:15 గం.లవరకు ప్రాజెక్ట్ ను పరిశీలించి, మ.1:15 గం.లకు అప్పర్ ఇన్టేక్ వ్యూ పాయింట్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.1:25 గం.లకు పవర్ హౌస్ కు చేరుకుంటారు, అక్కడి నుంచి మ.1:40 గం.లకు రోడ్డు మార్గాన బయలుదేరి మ.1:45 గం.లకు టిఆర్సి వ్యూ పాయింట్ చేరుకుంటారు. మ.2 గం.లకు టిఆర్సి వ్యూ పాయింట్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి మ.2:15గం.లకు వసతి గృహం చేరుకుంటారు. మ.3:30గం.లకు గెస్ట్ హౌస్ నుండి రోడ్డు మార్గాన బయలుదేరి గెస్ట్ హౌస్ బి3 బ్లాక్ చేరుకుంటారు.మ.3:35గం.ల నుండి సా.4:05 గం.ల వరకుసంబంధితఅధికారులు ఉప ముఖ్యమం త్రికి ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్ట్ వివరాలను వివరిస్తారు. అనంతరం సా.4:05 గం.లకు బి3 బ్లాక్ నుండి అప్పర్ ఇంటెక్ వ్యూ పాయింట్ కు బయలుదేరి సా.4:20గం.లకు అక్కడికి చేరుకుంటారు. సా.4:25 గం.లకు హెలికాప్టర్ ద్వారా బయలుదేరి సా.4:50గం.లకు కర్నూలు విమానాశ్రయంచేరుకుంటారు. సా.4:55గం. లకుకర్నూలు విమానా శ్రయం నుండి గన్నవరం విమానాశ్రయానికి బయలుదేరి వెళ్తారు.

# సంపాదకీయం

గురువారం 09-01-2025

## భయం కాదు జాగ్రత్త అవసరం

అదిగో పులి అంటే ఇదిగో తోక అంటూ సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహితంగా పోస్టులు పెట్టేవారి పుణ్యమాని హెచ్ఎంపివి పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోతోంది. నిజానికి అనేక ఆసియా దేశాలకు ఇది శీతాకాలం. ఇన్‌ఫ్లూయెంజా, మైక్రోప్లాస్మా, నిమోనియా వంటి వ్యాధులు ప్రబలి, జలుబు, దగ్గు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో జనం బాధపడటం సహజం. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలూ, పెద్దలూ త్వరితగతిన ఇలాంటి వ్యాధులకు లోనవుతూ ఉంటారు. కోవిడ్ వ్యాప్తి చెందిన తొలినాళ్లలో అవగాహన లేమివల్ల ప్రజలను అప్రమత్తం చేయడంలోనూ, సరైన నిరోధక చర్యలు చేపట్టడంలోనూ జరిగిన జాప్యం లక్షలాదిమంది ప్రాణాలను బలిగొనడానికి కారణమైంది. మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని తెలిస్తే, ఆందోళన చెందడం సహజం. అయితే, గత ఏడాదితో పోలిస్తే తమ దేశంలో హెచ్ఎంపివి కేసులు తగ్గాయంటూ చైనా గణాంకాలతోసహా పేర్కొంటూ ఉండగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఇప్పటి వరకూ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించకపోవడాన్ని బట్టి హెచ్ఎంపివి అంత ప్రమాదకరమైన వైరస్ కాదని తెలుస్తోంది. ఈ సూక్ష్మక్రిముల బారిన పడినవారు కోవిడ్ లాగానే శ్వాసకోశ వ్యాధులకు లోనవుతారని తేలినా, ఇప్పటివరకూ దీనికి వ్యాక్సీన్ కనిపెట్టకపోవడం వైద్య ఆరోగ్య శాఖ ఉదాసీన వైఖరికి ఉదాహరణ.కరోనా మహమ్మారి విలయతాండవం సృష్టించి ఐదేళ్లు గడిచినా, ఇప్పటికీ ఆ పేరు వింటే చాలు వెన్నులోంచి వణుకు పుడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ మహమ్మారి వైరస్ లక్షలాది మందిని కబళించింది. దీని బారినపడి బతికి బట్టకట్టినవారు ఉన్నా, దాని ప్రభావంతో ఇప్పటికీ పడరాని పాట్లు పడుతున్నారన్నది తోసిపుచ్చలేని నిజం. మళ్లీ అలాంటి వైరస్ ఒకటి వెలుగు చూసిందనీ, మానవాళిని తుదముట్టించేందుకు ముంచుకువస్తోందని తెలిస్తే ఎలా ఉంటుంది? ఇప్పుడా పరిస్థితి ప్రజానీకానికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. కరోనా వైరస్‌కు పుట్టినిల్లయిన చైనాలోనే హెచ్ఎంపివి అనే కొత్తరకం వైరస్ పుట్టి, విస్తృతంగా వ్యాప్తి చెందుతోందని, దీని బారినపడిన జనం వేల సంఖ్యలో ఆస్పత్రులలో చేరుతున్నారని సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా పోస్టవుతున్న వీడియోలను చూసి జనం బెంబేలెత్తిపోతున్నారు.తాజాగా బెంగళూరులోను, అహ్మదాబాద్‌లోను వెలుగుచూసిందన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. బెంగళూరులోని ఒక ఆస్పత్రిలో ఎనిమిది నెలలు, మూడు నెలలు వయసున్న ఇద్దరు పసికందులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, హెచ్ఎంపివి జాడలు బయటపడ్డాయని ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. ఇండియాలోనే కాకుండా, అనేక దేశాల్లో జనావళి ఈ వైరస్ గురించి చర్చించుకోవడం, ఆందోళన చెందడం కొన్ని రోజులుగా జరుగుతోంది. ఇటీవల చైనాలోనూ, తాజాగా బెంగళూరు, అహ్మదాబాద్ నగరాల్లోనూ వెలుగు చూసిందని చెబుతున్న హ్యూమన్ మెటానిమో వైరస్ (హెచ్ఎంపివి) కోవిడ్ లా ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినదేమీ కాదు. దీని జాడలు 2001లోనే నెదర్లాండ్స్‌లో బయటపడ్డాయి. 2018లో ప్రపంచవ్యాప్తంగా ఆస్పత్రిపాలైన చిన్నారుల్లో మూడు నుంచి పది శాతం మంది హెచ్ఎంపివి బారిన పడినట్లు ఒక అధ్యయనంలో తేలింది. దీనిని బట్టి ఈ వైరస్ ప్రపంచానికి పాతదేనని స్పష్టమవుతోంది.చైనాలో హెచ్ఎంపివి కేసులు పెరుగుతున్నట్లుగా వస్తున్న వార్తలపై తక్షణమే స్పందించి, ప్రపంచ ఆరోగ్య సంస్థను వివరాలకోసం అడగడం భారత ప్రభుత్వం అప్రమత్తతను తెలియజేస్తోంది. దీనికి తోడు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ రంగంలోకి దిగి, జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించి, హెచ్ఎంపివి వ్యాప్తి, నివారణపై తీసుకోవలసిన చర్యల గురించి చర్చించింది. దేశవ్యాప్తంగా ఆరోగ్యశాఖాధికారులు పలు ప్రాంతాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నారు. బెంగళూరులో హెచ్ఎంపివి వైరస్ సోకిన ఇద్దరు పసికందుల్లో ఒకరు ఇప్పటికే ఆస్పత్రినుంచి డిశ్చార్జ్ కాగా, మరొకరిలో వ్యాధి తగ్గుముఖం పట్టిందన్న విషయం గమనార్హం. పైగా ఈ ఇద్దరికీ విదేశాల నుంచి వచ్చినవారివల్ల ఈ వైరస్ సోకలేదన్న ఆరోగ్య శాఖ ప్రకటనను బట్టి, కోవిడ్ మాదిరిగా హెచ్ఎంపివి ఇప్పటికిప్పుడు చైనా నుంచి దిగుమతైన వైరస్ కాదన్న సంగతి స్పష్టమవుతోంది.వ్యాధులవ్యాప్తి అంతగా లేనప్పటికీ గత కోవిడ్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హెచ్ఎంపివి వ్యాప్తిని అరికట్టేందుకు చైనా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోందని అక్కడి అధికార మీడియా వెల్లడించడం ఊరట కలిగించే విషయం. ఏదిఏమైనా, హెచ్ఎంపివి వైరస్ జాడలు మన దేశంలోనూ బయటపడిన నేపథ్యంలో మరింత వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం అవసరం. వ్యాధి నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేసి, హెచ్ఎంపివి జాడ కనిపెట్టి, ఈ మహమ్మారిని మొగ్గలోనే తుంచేందుకు ప్రభుత్వాలు నడుం బిగించాలి. ప్రజలు తమ వంతు బాధ్యతగా స్వీయ రక్షణ చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం.

## నల్గొండ జిల్లాలో సోలార్ పవర్ ప్లాంట్ కోసం 270 ఎకరాలు గుర్తింపు



నల్గొండ : నల్గొండ జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు 270 ఎకరాల స్థలాన్ని గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కు తెలిపారు.రాష్ట్రంలో మహిళలందరినీ మహాలక్ష్మిలుగా తీర్చిదిద్దేందుకు, వారికి ఆర్థిక సాధికారతను కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే .ఇందులో భాగంగా రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాలకు సుమారు 1000 మెగావాట్ల సోలార్ పవర్ విద్యుత్ ఉత్పత్తిని చేపట్టి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం గత నవంబర్లో ఇంధన, గ్రామీణాభివృద్ధి శాఖలు ఎంఓయు సైతం చేసుకున్నాయి. ఇందులో భాగంగా ఒక్కో మెగావాట్ కు 4 ఎకరాల చొప్పున ప్రతి జిల్లాలో కనీసం 100 నుండి 150 ఎకరాలకు తగ్గకుండా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఇదివరకే ఆదేశించింది.ఈ విషయమై బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖా,రాష్ట్ర సీనియర్ అధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అటవీ, ట్రాన్స్కో, తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల వారీగా గుర్తించిన భూముల వివరాలు, తీసుకున్న చర్యలపై ఉప ముఖ్యమంత్రి కోరిన సందర్భంలో నల్గొండ జిల్లా వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా 11 సైట్లలో 270 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించడం జరిగిందని, ఇదివరకే రెవెన్యూ, ఫారెస్ట్ ఇతర అధికారుల ఉమ్మడి తనిఖీ సైతం పూర్తి చేసినట్లు తెలిపారు. మరోసారి ఆదివారంలోగా తనిఖీ నిర్వహించి ఆ భూములలో సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలపై నివేదికను సమర్పిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి లోపు గుర్తించిన భూముల ఉమ్మడి తనిఖీ, మ్యాచింగ్, బ్యాచింగ్ సైతాన్ని పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు .అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు ఆర్థిక సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం వివిధ రకాల కార్యక్రమాలను చురుకుగా అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగా 1000 మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తిని చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనివల్ల మహిళలకు ఆర్థికపరమైన సాధికారత లభిస్తుందన్నారు. ఇందుకుగాను అన్ని జిల్లాలలో జిల్లా కలెక్టర్లు తక్షణమే సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు భూమి గుర్తింపుతో పాటు ,ఆర్థికపరమైన చేయూతకు బ్యాంకు అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడాలని, గుర్తించిన భూములలో ఉమ్మడి తనిఖీలు నిర్వహించి ఆ భూములలో పవర్ ప్లాంట్ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగువేల ఎకరాలకు గాను ఇప్పటివరకు సుమారు 890 ఎకరాలు గుర్తించడం జరిగిందని, తక్షణమే తక్కిన భూములు గుర్తించాలని, ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలను త్వరితగతిన అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందని అన్నారు. అటవీ భూములలో విద్యుదీకరణ కష్టం కాబట్టి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే గిరిజనులు పండించుకునేందుకు వీలు కలుగుతుందని అన్నారు. అటవీ గిరిజన సంక్షేమ గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా అటవీ భూముల్లో భూమి అభివృద్ధి, గిరిజనులకు ఆదాయం వచ్చే కార్యక్రమాలను చేపట్టాలని, వీటిని ప్రాధాన్యత క్రమంలో తీసుకొని త్వరితగతన పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. అలాగే మహిళా సంఘాల ద్వారా సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమల ఏర్పాటుకు అన్ని జిల్లాల్లో 5 ఎకరాల లోపు స్థలాన్ని గుర్తించాలని ఆయన ఆదేశించారు.రాష్ట్రస్థాయి నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య ,సీఎం కార్యదర్శి, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ హాజరుకాగా, జిల్లా నుండి జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, రెడ్ కో జిల్లా మేనేజర్ ఎం. పాండురంగారావు తదితరులు హాజరయ్యారు.

## మీడియా హక్కులు కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

*- జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం రావాలి*

*- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్*

*- బస్తర్ మృతుడు చంద్రకార్ కు నివాళి*

, పెద్దపల్లి : మీడియా హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బస్తర్ లో హత్యకు గురైన జర్నలిస్టు చంద్రకార్ కు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నివాళులర్పించారు. టీయుడబ్ల్యూజె దాడుల నివారణ కమిటీ జిల్లా కన్వీనర్ సీపెల్లి రాజేశం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతకింది చంద్రమొగిలి, నారాయణదాసు. అశోక్, టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు ముదిమడుగుల మల్లన్న, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ మార్వాడి సుదర్శన్, రైతు సంఘం నాయకుడు, సామాజిక ఉద్యమకారుడు ఎరుకల రాజన్న, విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, తెలంగాణ పీపుల్స్ జేఏసి నాయకులు పొన్నం రాజమల్లయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, కో కన్వీనర్ గాండ్ల మల్లేశం మాట్లాడుతూ బస్థర్ లో జర్నలిస్టు చంద్రకార్ హత్యను తీవ్రంగా ఖండించారు. చంద్రకార్ హత్యపై సీబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు, హత్యలు నిరోధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని అభిప్రాయ పడ్డారు. కార్పొరేట్, పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్న పాలకులు దోపిడీదారులు అక్రమాలను వెలుగులోకి తీస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం, హత్యలకు పాల్పడడం ఆటవిక చర్యలని అన్నారు. ప్రజల జీవన విధానాన్ని ధ్వంసం చేస్తున్న వారి అక్రమాలను మీడియా వెలుగులోకి తీస్తుంటే తట్టుకోలేని అక్రమార్కులు రాజ్యం ముసుగులో దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వా మ్యం పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ప్రజా సంఘాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. రాజ్యం కుట్రలను తిప్పికొట్టడంలో జర్నలిస్టులు నిర్భయంగా నిజాలను వెలికితీసి ప్రజలకు వివరించాలని సూచించారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా పాలకులు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజాస్వా మ్యంలో ఫోర్త్ ఎస్టేట్ మీడియా హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత పాలకులదేనని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రమొగిలి, అశోక్, దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సీపెల్లి రాజేశం, టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు సంఘాలకు అతీతంగా కలిసి కట్టుగా పోరాడుదామని అన్నారు. పాలకులు ద్వంద వైఖరి విడనాడి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పై దాడులను అరికట్టేలా ప్రత్యేక చట్టాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. అంతకుముందు ఇటీవల మృతిచెందిన జర్నలిస్టు అమరులకు నివాళు లర్పిం చారు. సమావేశంలో జర్నలిస్టు సంఘాల నాయకులు దొమ్మటి రాజేష్, జిలకర రమేష్, మొదుంపల్లి సాగర్, ఈదునూరు జైపాల్, జాపతి సంజీవ్, శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మందు బాబులకు షాక్.. తెలంగాణకు కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా నిలిపివేత

ఐతినిణ ఈతిబష్త్రవతీ ఃవవతీబ । మందు బాబులకు షాకింగ్ న్యూస్ ఇది. తెలంగాణకు కింగ్ ఫిషర్ల బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రూవరీస్ కంపెనీ స్పష్టం చేసింది. తెలంగాణ స్టేట్ బేవరేజ్ కార్పొరేషన్ లిమిటెడ్ బకాయిలు చెల్లించకపోవడంతో.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూబీఎల్ ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం బీర్ల ధరలను పెంచింది కానీ.. తయారీదారులకు చెల్లించే బేస్ ధరను పెంచకపోవడంతో భారీ నష్టాలు వస్తున్నాయని యూబీఎల్ తెలిపింది. బీర్ల సరఫరా నిలిపివేతకు ఇది కూడా ఒక కారణమని కంపెనీ పేర్కొంది. తెలంగాణ నుంచి రూ. 900 కోట్లు రావాల్సి ఉందని పేర్కొంది. ఈ జాప్యం కూడా కంపెనీ నష్టాలకు కారణమైందని తెలిపింది. ఈ విషయాన్ని సెబీకి లేఖ ద్వారా తెలిపింది.సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 30 ప్రకారం.. తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కి తమ బీర్ సరఫరాను తక్షణమే నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బ్రేవరేస్ లిమిటెడ్ తన లేఖలో పేర్కొంది. టీజీబీసీఎల్ బీర్ల ప్రాథమిక ధరను 2019 నుంచి ఇప్పటి వరకు సవరించ లేదని.. దీని కారణంగా రాష్ట్రంలో భారీగా నష్టాలు వస్తున్నాయని పేర్కొంది. అలాగే.. బీర్ల సరఫరాకు సంబంధించి తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ చాలా బకాయి పడిందని.. ఆ బిల్లులు చెల్లించకపోవడంతో కంపెనీ తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఈ కారణంగా




టీజీబీసీఎల్‌కి బీర్లను సరఫరా చేయడం సాధ్యం కాదని, ఇక నుంచి బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యూబీఎల్ తన లేఖలో స్పష్టం చేసింది. తమ సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని యూబీఎల్ విజ్ఞప్తి చేసింది.కింగ్ ఫిషర్, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్, కింగ్ ఫిషర్ అల్ట్రా, కింగ్ ఫిషర్ అల్ట్రా మ్యాక్స్‌తో పాటు ఇతర బ్రాండ్లను నిలిపివేస్తున్నట్లు యూబీఎల్ స్పష్టం చేసింది.

## బ్యాంకు సిబ్బంది వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య



కుమ్రంభీం ఆసిఫాబాద్ : లోన్ డబ్బులు కట్టలేదని బ్యాంకు సిబ్బంది బెదరింరించడంతో ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘటన కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలం శివపూర్ గ్రామంలో చోటు చేసకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన కారం సంతోష్(35) అనే వ్యక్తి జిల్లా కొ-ఆపరేటిట్ సొసైటీ బ్యాంకులో లోన్ తీసుకున్నాడు.అయితే డబ్బుల కట్టలేదని బ్యాంకు సిబ్బంది డబ్బులు కట్టాలని బెదిరింపులకు గురిచేశారు. దీంతో మనస్తాపం చెందిన సంతోష్ పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బాధితుడి కుటుంబ సబ్యులు బ్యాంకు సిబ్బంది పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సంతోష్ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## రేవంత్ ఏడాది పాలనలో కోతలు, ఎగవేతలు, కేసులే.. మండిపడ్డ హరీశ్‌రావు

హైదరాబాద్ : రాష్ట్రంలో సీఎంగా రేవంత్ రెడ్డి పాలన ఏడాది అయిపోయింది. ఏడాదిలో ఏమన్నా చేసిండా అంటే.. అయితే కోతలు, లేకపోతే ఎగవేతలు, కాదంటే కేసులు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. తెలంగాణలో భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ డైరీ ఆవిష్కరణ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.గతంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమాలు తెలంగాణ ఉద్యమ సభలుగా విలసిల్లినయి, ఉద్యమానికి గొప్ప ఊతమిచ్చాయి. ఈ డైరీ తిరగేస్తుంటే 14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానం, మన పార్టీ సాధించిన విజయాలు కళ్లముందు కనిపిస్తున్నాయి. ప్రతి పార్టీ నాయకుడు, కార్యకర్తలు ఈ డైరీని తమ దగ్గర ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. ఆనాటి డైరీ ఆవిష్కరణ సభలు రాష్ట్ర సాధనకు ఉపయోగపడితే, నేటి డైరీ ఆవిష్కరణ సభ బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలపడానికి, తిరిగి అధికారంలోకి తెచ్చుకోవడానికి ఉపయోగపడాలని హరీశ్‌రావు సూచించారు.కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తెస్తే.. వాటికి కోతలు పెట్టారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన వాటిని కూడా ఎగవేస్తున్నారు. ప్రశ్నించే వాళ్లపై కేసులు పెడుతున్నారు. ఇంతకుమించి రేవంత్ రెడ్డి సాధించినదైతే ఏమీ లేదు. మానకొండూరు సభలో నేను మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డీ నువ్వు రుణమాఫీ ఎగ్గొట్టినవు, రైతుబంధు ఎగ్గొట్టినవు, తులం బంగారం ఎగ్గొట్టినవు, మహిళలకు మహాలక్ష్మి ఎగ్గొట్టినవు, వృద్ధులకు 4 వేల ఆసరా పెన్షన్ ఎగ్గొట్టినవు. నీ పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఇప్పటినుంచి నువ్వు ఎగవేతల రేవంత్ రెడ్డివి అన్నాను. ఎగ్గొట్టినోన్ని ఎగ్గొట్టిండు అంటే కూడా తప్పేనా?ఇదన్నందుకు మానకొండురు పోలీస్ స్టేషన్‌లో నా మీద కేసు పెట్టిండు. ఇపుడు పోలీస్ స్టేషన్‌కు రమ్మని నాకు నోటీసుల మీద నోటీసులు వస్తున్నయి. నువ్వు ఎగ్గొట్టింది నిజం కాదా, నువ్వు కోతలు పెట్టింది నిజం కాదా? అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు.



# ఆగని రేషన్ బియ్యం దందా



విజయవాడ, జనవరి 8, సీజ్ ద షిప్ డ్రామా ముగిసింది. రేషన్ బియ్యం పట్టుబడిన స్టెల్లా నౌక కాకినాడ పోర్టు విడిచిపోయింది. రేషన్ బియ్యం అక్రమాలు మాత్రం ఆగలేదు. కొద్ది నెలల క్రితం చోటు చేసుకున్న హంగామాతో రేషన్ బియ్యం ధర మాత్రం కిలోకు రెండు రుపాయలు పెరిగింది ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేస్తామంటూ చేసిన హంగామా ప్రకటనలకే పరిమితం అయ్యింది. ఊరురా రేషన్ బియ్యం అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పోర్టుల్లో తనిఖీలు, మిల్లుల్లో సోదాలతో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు అడ్డు కట్ట పడుతుందని భావించినా అందుకు భిన్నంగా క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఉంది. గతంలో దొంగచాటుగా సాగిన వ్యవహారం ఇప్పుడు బహిరంగంగానే సాగుతోంది. ఊరురా మొబైల్ డెలివరీ యూనిట్లలోనే బియ్యం కొనుగోళ్లు సాగుతున్నాయి. గతంలో సివిల్ సప్లైస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తారనే భయం కాస్తో కూస్తో ఉండేది. ప్రస్తుతం ఆ భయం కూడా పోయింది.ఏపీలో మూడు నెలల క్రితం రేషన్ బియ్యం అక్రమ తరలింపు వ్యవహారాలపై జరిగిన హంగామాతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారానికి అడ్డుకట్ట పడుతుందని భావించారు. కాకినాడ పోర్టులో పవన్ కళ్యాణ్ సీజ్ ద షిప్ ఎపిసోడ్‌తో ఈ దందాకు అడ్డుకట్ట పడినట్టే అనుకున్నారు. పవన్ కళ్యాణ్ స్వయంగా తనిఖీలు చేసిన స్టెల్లా నౌకకు సైతం కస్టమ్స్ క్లియరెన్స్ లభించడంతో సోమవారం బయల్దేరి వెళ్లిపోయింది.రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారాల సిండికేట్లు చేతులు మారినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రతి జిల్లాలో మండలాల వారీగా రేషన్ దుకాణాలను నడిపించే అక్రమ సిండికేట్లలో కొత్త ముఖాలు ప్రవేశించాయి. ఇప్పటి వరకు ఈ తరహా దందాలు నడిపిన వ్యక్తుల చేతుల్లోంచి కొత్త వ్యక్తులు వాటిని దక్కించుకున్నారు. ప్రతి మండలంలో ఉన్న రేషన్ దుకాణాలను అధికార పార్టీల నేతల అనుచరులు తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం తినడానికి వినియోగించే సన్న రకాలు కాకపోవడంతో రేషన్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ లెక్కల ప్రకారం కోటి 55లక్షల కుటుంబాలు ఉంటే అందులో కోటి 48లక్షల మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతి ఒక్కరికి నెలకు 5 కేజీల చొప్పున బియ్యం పంపిణీ జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న కార్డులకు బియ్యం పంపిణీ కోసం ఏటా 30లక్షల టన్నుల బియ్యం అవసరం అవుతున్నాయి. వీటిలో 80శాతానికి పైగా పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వం ఒక్కో కిలో బియ్యం సేకరించి కార్డులకు అందించడానికి రూ.43.50ఖర్చు చేస్తుంటే ఆ బియ్యాన్ని రూ.10-12కు అమ్మేస్తున్నారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం హడావుడి మొదలయ్యాక ఆ ధర రూ.2మేరకు పెంచి కొనుగోలు చేస్తున్నారు.ప్రస్తుతం ఏపీలో కోటి 48లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నవాయి. వీటిలో 92లక్షల కార్డులకు కేంద్ర ప్రభుత్వం నుంచి రేషన్ అందుతోంది. మరో 56లక్షల కార్డుల్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. రేషన్ కార్డులకు అందించే బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.5700కోట్లను వెచ్చిస్తోంది. కేంద్రం ఇచ్చే వాటాతో కలిపితే అది రూ.13వేల కోట్లకు చేరువలో ఉంటుంది. రేషన్ కార్డులతోనే ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట?, డిబిటి పథకాలను ముడిపెట్టడంతో ఏదో ఒక మార్గంలో రేషన్ కార్డును దక్కించుకుకుంటున్నారు.చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం అందించే బియ్యాన్ని 90శాతం మంది ఆహారంగా వినియోగించడం లేదు. ప్రభుత్వం బోనస్ కలిపి రైతుల నుంచి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని పేదలకు ఆహారంగా సరఫరా చేస్తోంది. ఇలా కిలోకు రూ.43.50 ఖర్చవుతోంది. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే వారికి 20కిలోల బియ్యం ప్రభుత్వం రైస్ కార్డుపై ఇస్తోంది. అంటే నెలకు ఒక్కో కుటుంబానికి రూ.870 ఖరీదైన బియ్యం అందుతోంది.అదే బియ్యాన్ని కార్డు దారుడు తీసుకోకుండా రేషన్ దుకాణాలు, మొబైల్ వాహనాలకే వదిలేస్తే కిలోకు రూ.10-12 కార్డుదారుడికి చెల్లిస్తున్నారు. కార్డులో నలుగురు సభ్యులు ఉంటే బియ్యంకు బదులుగా రూ.200 వారికి ఇస్తున్నారు.ఏడాదికి నగటున రూ.10,440 విలువైన బియ్యాన్ని రూ.2400కు అమ్మేసుకుంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి నెల 3,24, 797 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డులకు చెల్లిస్తున్నారు. ఇందులో బీపీఎల్ కార్డులు, ఏపిఎల్ కార్డులు, అంత్యోదయ అన్న యోజన కార్డులు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, మిడ్ డే మీల్స్, అన్నపూర్ణ స్కీమ్, అదనపు ఏపిఎల్ కార్డులు ఉన్నాయి. మొత్తం 3.24లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంలో 80శాతం పైగా తిరిగి బ్లాక్ మార్కెట్లకే వెళుతోంది. ఏడాదికి రూ.25లక్షల టన్నుల బియ్యం ఇలా పోర్టుల నుంచి తరలిపోతోంది. దీని ద్వారా నేతలు కళ్లు చెదిరేలా సంపాదిస్తున్నారు.రేషన్ కార్డు దారుల నుంచి రూ.10కు కొనుగోలు చేసే బియ్యాన్ని దళారులు రూ.16-18కు మండల, జిల్లా స్థాయి విక్రేతకు అందిస్తారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం మాఫియాను నియంత్రించే నాయకులు ఉన్నారు. రేషన్ వాహనాలు, దుకాణాల నుంచి బియ్యాన్ని నేరుగా వీరికి అందిస్తారు. ఒక్కో మండలంలో నెలకు సగటున 250-300 మెట్రిక్ టన్నుల బియ్యం బ్లాక్ మార్కెట్లకు తరలిపోతోంది. ప్రతి నెల రెండున్నర లక్షల కిలోల నుంచి 3లక్షల కిలోల బియ్యాన్ని రేషన్ మాఫియా సొమ్ము చేసుకుంటుంది.జిల్లా స్థాయి మాఫియా నుంచి మద్యం తయారీ దారులు, ఎగుమతి దారులకు చేరే సరికి దాని ధర గరిష్టంగా రూ.36-38కు చేరుతోంది. రేషన్ కార్డుదారుడికి రూ.10 దక్కితే అదే బియ్యం మీద దళారులు కిలోకు రూ.26-28వరకు సంపాదిస్తున్నారు. ఫలితంగా అన్ని రాజకీయ పార్టీలకు రేషన్ బియ్యం మిఠాయిలా మారింది.ప్రభుత్వం మారిన వెంటనే రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించింది. వాస్తవానికి రేషన్ దుకాణాలు, బియ్యం తరలింపు దందా మాత్రమే చేతులు మారింది. గత ఆర్నెల్లలో గతంలో ఉన్న వారి స్థానంలో కొత్త దళారులు పుట్టుకొచ్చారు.ఒక్కో రేషన్ దుకాణంలో ప్రతి నెల లక్షల రుపాయలు ఆదాయం కనిపిస్తుండటంతో చోట మోట నాయకులు తమ ప్రాంతంలో రేషన్ దందా కోసం ముఖ్యమైన నేతల్ని ఆశ్రయిస్తున్నారు.

## పక్కదారి పడుతున్న కందిపప్పు

నెల్లూరు, జనవరి 8,ఎదలకు అందాల్సిన కందిపప్పు పక్కదారి పడుతోంది. చాలా ప్రాంతాల్లో కందిపప్పు సరఫరా తక్కువ అవుతోంది. దీంతో డీలర్లు కొంతమందికే ఇచ్చి.. మిగతా పప్పును వ్యాపారులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 40 శాతం వరకు లబ్ధిదారులకు కందిపప్పు అందడం లేదని తెలుస్తోంది.సంక్రాంతి పండగ వేళ పేదలు కందిపప్పు కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా కార్డుదారులకు ఇచ్చే సరఫరాలో కోత విధిస్తున్నారు. డిసెంబర్ నెలలో కూడా అరకొరగా పంపిణీ చేశారు. ఈ నెలలో అయినా అందరికీ ఇస్తారని అనుకున్నారు. కానీ పూర్తి స్థాయిలో కిందిపప్పు రాలేదు. కార్డుదారులకు ప్రతినెలా బియ్యంతో పాటు అరకిలో పంచదార, కిలో కందిపప్పు ఇవ్వాల్సి ఉంది. కానీ.. రేషన్ షాపుల ద్వారా అవి సక్రమంగా అందడం లేదు.బియ్యం, పంచదార అందరికీ ఇస్తున్నా.. 50 నుంచి 60 శాతం మందికి మాత్రమే కంది పప్పు అందిస్తున్నారు. దీంతో 40 శాతానికిపై లబ్ధిదారులకు కందిపప్పు దక్కడం లేదు. రేషన్ దుకాణాలు ద్వారా రాయితీపోనూ రూ.67కే కందిపప్పు వస్తుంది. దీంతో పేదలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో.. కందిపప్పు ఇవ్వకపోతే ఎలా అని పేదలు ప్రశ్నిస్తున్నారు.రేషన్ షాపుల నిర్వాహకులు బియ్యంతోపాటు పంచదార, కందిపప్పు ఇవ్వాలి. కానీ చాల చోట్ల బియ్యం, చెక్కర మాత్రమే అందిస్తున్నారు. కొంత మందికి మాత్రమే కందిపప్పు అందించి.. ఇక పప్పు అయిపోయిందని చెబుతున్నారు. అలా నొక్కేసిన పప్పును బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయిపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని రేషన్ షాపుల ద్వారా అనేక రకాల అవసరమైన సరుకులు అందజేస్తున్నారు. తెల్ల బియ్యం, గోధుమలు, ప్రోటీన్లు అధికంగా ఉండే కందిపప్పు, పంచదార, వంట నూనెను కూడా అందిస్తున్నారు. అప్పుడప్పుడు అవసరాలను బట్టి ఉప్పు, మిరపకాయలను పంపిణీ చేస్తున్నారు.అయితే.. కొన్ని చోట్ల కందిపప్పు సక్రమంగా పంపిణీ చేయడం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు.



## కృష్ణా, గోదావరి నేతల మిస్సింగ్

విజయవాడ, జనవరి 8, అధికారం కోల్పోయాక ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల్లో వైసీపీని నడిపించే నాయకుడు లేదన్న చర్చ ఏపీ పాలిటిక్స్‌లో జోరుగా నడుస్తోంది. ఆ జిల్లాల్లో వైసీపీ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలాగా తయారు అయిందట. వైసీపీ అధికారం చేజారిపోగానే.. బాలారిష్టాలు మొదలయ్యాయి. ఆ జిల్లాల్లో పార్టీని నడిపించే నాయకులు కరువవుతున్నారు.ఒక్కో నాయకుడిని ఏదో ఒక కేసు వెంటాడుతోంది. తెరమరుగైన కేసులను కూటమి ప్రభుత్వం తిరగతోడుతుండడంతో కొందరు వైసీపీ నేతలకు అరెస్టు భయం పట్టుకుంది. ఇందులో ప్రధానంగా మూడు కేసులు వైసీపీ నేతలను ఉక్కబోతకు గురిచేస్తున్నాయి. చంద్రబాబు ఇంటిపై దాడి, మంగళగిరి, గన్నవరం టీడీపీ కార్యాలయాల్లో విధ్వంసం కేసులో పలువురు నేతలు నిందితులుగా ఉన్నారు.ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పలువురు నేతలు టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అజ్ఞాత జీవితమే గడుపుతున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తమ నోటికి పని చెప్పిన మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇప్పుడు ఎక్కడున్నారో తెలియదు. మాజీ మంత్రి కొడాలిపై నమోదైన రెండు కేసుల్లో కోర్టు బెయిల్ మంజూరు చేసినా, ప్రభుత్వం ఇంకేదైనా కేసులో ఇరికించి లోపల వేస్తుందనే భయంతో కొడాలి నాని కనిపించకుండా తిరుగుతున్నారని లోకల్ టాక్.ఇక గన్నవరంలో టీడీపీ ఆఫీస్‌లపై దాడి కేసులో వల్లభనేని వంశీకి అరెస్ట్ తప్పేలా లేదు. చాలా కాలంగా ముందస్తు బెయిల్‌పై ఉన్న వంశీ.. ఇప్పుడు బెయిల్ రద్దు కావడంతో అరెస్ట్ ఖాయమనే గాసిప్ కృష్ణా జిల్లాలో బిగ్ సౌండ్ చేస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వంశీ ముఖ్య అనుచరులు రిమాండ్‌లో ఉన్నారు. దీంతో వైసీపీ ఓటమి పాలైనప్పటి నుంచి వంశీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఒకటి రెండు సందర్భాల్లో మినహా ఆయన బయట కనిపించింది లేదు. దీంతో గన్నవరంలో ఆరునెలలుగా వైసీపీ జెండా ఎక్కడా కనరావడం లేదు. దీంతో క్యాడర్ అయోమయస్థితిలో పడిపోయింది.ఎన్నికల్లో ఓటమి తర్వాత కృష్ణా జిల్లాలో కీలకమైన అధ్యక్ష బాధ్యతల్ని పేర్ని నానికి అప్పగించింది వైసీపీ అధిష్టానం. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికి, పేర్ని నాని రేషన్ బియ్యం స్కాంలో ఇరుకున్నారు. కేసుల ఎఫెక్ట్‌తో స్పీడ్ తగ్గించేసి కామ్ అయిపోయారు పేర్ని నాని.గన్నవారానికి వల్లభనేని వంశీని, గుడివాడకు కొడాలి నానిని , మచిలీపట్నానికి పేర్ని నానిని ఇన్చార్జులుగా కొనసాగిస్తున్నట్లు జగన్ ప్రకటించినా కేసుల భయంతో ముగ్గురూ క్యాడర్‌కి అందుబాటులో లేకుండా పోయారు. పెడన, పెనమలూరు నియోజకవర్గాల్లో తిరిగి కొత్త వారికి ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. వారు కూడా కనిపించడం లేదని వైసీపీ కార్యకర్తలు ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గన్నవరం నియోజకవర్గాన్ని వీడిన వల్లభనేని వంశీ, గుడివాడకు దూరమైన కొడాలి నాని ఇప్పటివరకు ఎక్కడున్నారో తెలియదు. ఎప్పుడొస్తారో కూడా తెలియని పరిస్థితి నెలకొందిఇక గుంటూరు జిల్లా బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మరియమ్మ హత్యకేసులో అరెస్టైన నందిగం సురేశ్.. తన పాత కేసుల వివరాలను దాచిపెట్టారన్న కారణంతో ట్రయల్ కోర్టు ఆయనకు బెయిల్ నిరాకరించింది. దీంతో సుప్రీంకోర్టు కూడా తాము జోక్యం చేసుకోలేమని చెప్పింది.ఇలా చెప్పుకుంటూ పోతే గుంటూరు, కృష్ణా జిల్లాల నేతలు గడప దాటి అడుగు బయట పెట్టడం లేదట. పార్టీ పిలుపునిచ్చిన కార్య క్రమాలకు సైతం వారు దూరంగా ఉంటున్నారు. చివరకు పార్టీ ప్రతిష్టాత్మకంగా పిలుపునిచ్చిన రైతు సమస్యలతో పాటు విద్యుత్ చార్జీలకు పెంపుదలకు వ్యతిరేకంగాో భవిష్యత్తులో పార్టీ పరిస్థితి ఏంటి అని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారంట. రాజకీయాల్లో కేసులు, అరెస్టులు సర్వసాధారణం. కానీ క్యాడర్‌కు భరోసా కల్పించలేని స్థితిలో కీలక నేతలే ఇలా సైలెంట్‌గా ఉంటే భవిష్యత్తులో పార్టీ జండా మోసేదెవరు..? పార్టీ, కార్యక్రమాలకు వచ్చేది ఎవరు, పార్టీని నడిపించేది ఎవరని కార్యకర్తలు పెదవి విరుస్తున్నారని పార్టీ ఇన్నర్ టాక్. మరి చూడాలి ఈ సమస్యని వైసీపీ హైకమాండ్ ఎలా చక్కబెడుతుందో..

# రేపటి నుంచి వైకుంఠ ద్వారా దర్శనాలు

### 10 రోజుల పాటు అవకాశం, భారీ ఏర్పాట్లు చేసిన టీటీడీ

తిరుమల, జనవరి 8, జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు ఏడు లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు తెలిపారు. పది రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు పేర్కొన్నారుసామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించడమే తమ అత్యంత ప్రాధాన్యత అని టీటీడీ ఈవో జె శ్యామలరావు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అడిషనల్ ఈవోతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడారు. వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై వివరించారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు ఏడు లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు.జనవరి 10 నుంచి 19 వరకు 10 రోజుల పాటు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారం భక్తుల కోసం తెరిచి ఉంటుంది.జనవరి 10న కైంకర్యాల తర్వాత, ప్రోటోకాల్ దర్శనం ఉదయం 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. తరువాత 8 గంటలకు సర్వ దర్శనం ప్రారంభం అవుతుంది.వైకుంఠ ఏకాదశి రోజున(జనవరి 10) ఉదయం 9 నుంచి 11 గంటల వరకు మలయప్ప స్వామి బంగారు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహించనున్నారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వాహన మండపంలో మలయప్ప స్వామి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.జనవరి 9వ తేదీ ఉదయం 5 గంటల నుంచి తిరుపతిలోని 8 కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 90 కౌంటర్లు, తిరుమలలో ఏర్పాటు చేసిన ఒక కేంద్రంలో 4 కౌంటర్లలో ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ చేయనున్నారు.జనవరి 10, 11, 12 తేదీల్లో భక్తులకు 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఈ కింద కేంద్రాలు ఏర్పాటు చేశారు.

1. ఇందిరా మైదాన్.
2. రామచంద్ర పుష్కరిణి.
3. శ్రీనివాసం కాంప్లెక్స్.
4. విష్ణు నివాసం కాంప్లెక్స్.
5. భూదేవి కాంప్లెక్స్.
6. రామానాయుడు ఉన్నత పాఠశాల, భైరాగిపట్టెడ.
7. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓఖీ పల్లి.
8. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుపతిలోని జీవకోన
9. తిరుమల వాసుల కోసం బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్

జనవరి 13-19 వరకు శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్‌లో మాత్రమే అదే రోజు దర్శనానికి రోజువారీ ప్రాతిపదికన టోకెన్లు జారీ చేస్తారు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనం కోసం ఇప్పటికే 1.40 లక్షల ఎస్ఈడీ టిక్కెట్లు, 19,500 శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదలయ్యాయి.

పది రోజుల పాటు ఈ దర్శనాలు రద్దు

ప్రోటోకాల్ వీఐపీలు మినహా, వీఐపీ బ్రేక్ దర్శనం, సీనియర్ సిటిజన్లు, శారీరక వికలాంగులు, శిశువులు ఉన్న తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐలు వంటి ఇతర ప్రత్యేక దర్శనాలు ఈ పది రోజులలో రద్దు చేశారు. తిరుమలలో పరిమిత సంఖ్యలో వసతి అందుబాటులో ఉన్నందున, దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే వారి టోకెన్లపై పేర్కొన్న తేదీ, సమయంలో క్యూ లోకి అనుమతిస్తారు. జనవరి 9న తిరుపతిలో ఎస్ఎస్డీ టోకెన్లు జారీ చేస్తారు.జనవరి 19 వరకు శ్రీవారి మెట్టు కౌంటర్లు మూసి ఉంటాయని టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలిపారు. ఈ పది రోజుల్లో సిఫారసు లేఖలు స్వీకరించరన్నారు. పది రోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్‌లైన్ బుకింగ్ రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సాధారణ భక్తులకు సీఆర్వోలో వసతి కేటాయిస్తారని తెలిపారు.12 వేల వాహనాలకు పార్కింగ్‌జనవరి 8 నుంచి 11 వరకు 4 రోజుల పాటు తిరుమలలో ఎంబీసీ, ఏఆర్పీ, టీబీసీ, కాటేజ్ డోనర్ స్కీమ్ కేటాయింపు కౌంటర్ల మూసివేయనున్నారు. తిరుమలలో దాదాపు 12 వేల వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయనున్నారు. భక్తుల సౌకర్యార్థం టికెట్లపై ఎంట్రీ పాయింట్, దిగే పాయింట్, పార్కింగ్ పాయింట్, పికప్ పాయింట్ వివరాలను ముద్రించారు.వైకుంఠ ద్వార దర్శనాల భద్రతా ఏర్పాట్లపై తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. యాత్రికుల భద్రత కోసం తిరుపతిలో 1200 మంది, తిరుమలలో 1800 మంది పోలీసులతో కలిపి దాదాపు 3000 మంది పోలీసులను మోహరించినట్లు తెలిపారు. తిరుపతి, తిరుమలలోని అన్ని సర్వ దర్శన టోకెన్ల జారీ వద్ద టీటీడీ సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి నిర్ణీత తేదీ, సమయాన్ని అనుసరించి వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాలని అభ్యర్థించారు.


# రెరా నిబంధనల్ని సరళతరం

విజయవాడ, జనవరి 8,ఏపీలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందేలా రెరా నిబంధనల్ని సరళతరం చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. విజయవాడలో రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) కార్యాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి, రెరా ఛైర్మన్ కన్నబాబు,రెరా సభ్యులు, అధికారులతో కలిసి మంత్రి ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.క్రెడాయ్, నరెడ్కో ప్రతినిధులతో పాటు బిల్డర్లు, డెవలపర్లు,ప్రజల నుంచి మంత్రి నారాయణ స్వయంగా వినతులు స్వీకరించారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్ లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో అధికారులను వివరణ అడిగారు.భవనాలు,ప్లాట్లు కొనుగోలుచేసేవారు ప్రకటనలు చూసి మోసపోకుండా ఉండేలా చూడటమే రెరా లక్ష్యమని మంత్రి వివరించారు.కేంద్ర చట్టం ప్రకారం రాష్ట్రంలో 2016లో రెరా చట్టం అమల్లోకి వచ్చిందని అప్పటి నుంచి కేంద్రం ఇచ్చిన నిబంధనలు రాష్ట్రంలో తూ,చ.తప్పకుండా అమలుచేసేలా ముందుకు వెళుతున్నామన్నారు.రెరాలో ఇప్పటివరకూ 167 దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్నాయని కొన్ని దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని ఫిర్యాదులు రావడంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్టు చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి 30 మంది క్లయింట్లు, బిల్డర్లు, డెవలపర్లు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చారు.ఆయా దరఖాస్తుల కు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసినట్టు వివరించారు.పెండింగ్ అప్లికేషన్లు అన్నీ ఈ నెలాఖరులోగా క్లియర్ చేస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించామని రెరా నిబంధనలు మరింత సరళతరం చేసేలా కమిటీ వేసి ముందుకెళ్తామన్నారు. రెరా అనుమతులు ఆఫ్ లైన్ లో కాకుండా ఆన్ లైన్ లో జరిగేలా త్వరలో మార్పులు చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో బిల్డర్లు,డెవలపర్లుతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారని రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం లక్ష్యమని... కొత్తగా రూపొందించిన నిబంధనలను వచ్చే గురువారం జారీ చేస్తామని మంత్రి చెప్పారు. బిల్డర్లు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.తణుకు,తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలు జరగడంతో వాటితో అన్నిచోట్లా బాండ్ల జారీ నిలిపివేసినట్టు చెప్పారు. తాజాగా ఒకట్రెండు చోట్ల మినహా మిగిలిన అన్నిచోట్లా బాండ్లను జారీ చేస్తున్నామన్నారు. గత మూడు రోజులుగా ప్రతి రోజూ అన్ని మున్సిపాల్టీల కమిషనర్ లతో టీడీఆర్ బాండ్ల జారీపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మంత్రి చెప్పారుతణుకులో టీడీఆర్ కుంభకోణంపై విచారణ పూర్తయిన తర్వాత సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వాటిలో 321 టీడీఆర్ బాండ్ల వెరిఫికేషన్ పూర్తయిందని, మరో 501 టీడీఆర్ ల వెరిఫికేషన్ జరగాల్సి ఉందన్నారు.

## జగన్ ఎఫెక్ట్.... మై హోమ్ లీజులు రద్దు

అనంతపురం, జనవరి 8, తనకు మీడియా సపోర్ట్ లేదంటూనే.. గత ఐదేళ్లుగా పాలన చేశారు జగన్. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వం నుంచి చాలా రకాల ప్రయోజనాలు పొందింది ప్రధాన మీడియా. ఏపీ ప్రభుత్వం దూకుడు నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా గత ప్రభుత్వం అడ్డగోలుగా ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని భావిస్తోంది. అందులో భాగంగా ఏపీవ్యాప్తంగా ఉన్న లైమ్ స్టోన్ లీజుల విషయంలో పున సమీక్షిస్తోంది. అందులో భాగంగా మై హోమ్ గ్రూపునకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని భావిస్తోంది. వైసిపి ప్రభుత్వం అనంతపురం తో పాటు చాలాచోట్ల లైమ్ స్టోన్ లీజులను 50 ఏళ్ల వరకు మై హోమ్ గ్రూపునకు కేటాయించింది. వీటిని రద్దు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇది సంచలన అంశంగా మారింది.మై హోమ్ గ్రూపునకు చెందినదే టీవీ 9. గత ఐదేళ్లుగా వైసీపీకి అనుకూలంగా వ్యవహరించింది ఈ మీడియా. మై హోమ్ గ్రూప్ చైర్మన్ రామేశ్వరరావు, ఆయన కుమారుడు టీవీ9 మీడియాను వైసీపీకి అప్పగించినట్లు విమర్శ ఉంది. దాని ప్రతిఫలంగా రాష్ట్రవ్యాప్తంగా అడ్డగోలు లీజులు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లుగా టీవీ9 తెలుగుదేశంపార్టీని టార్గెట్‌చేసుకుంది. చంద్రబాబుతో పాటు లోకేష్ కు వ్యతిరేకంగా కథనాలు వండి వార్చింది. ఒకానొక దశలో వ్యక్తిత్వ హననానికి కూడా పాల్పడింది. కానీ యాజమాన్యం ఎటువంటి చర్యలకు దిగలేదు. అయితే నాడు వైసిపికి టీవీ9 మీడియాను అప్పగించడమే అందుకు కారణం.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మై హోమ్ గ్రూపునకు కేటాయించిన లీజులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీంతో వెంటనే గ్రూప్ చైర్మన్ రామేశ్వరం తో పాటు ఆయన కుమారుడు చంద్రబాబును కలిశారు. లీజులను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

## రెండులక్షల కోట్లతో రైలుమార్గాం రెండు లైన్ల పూజ రెండులక్షల మందితో సభ




వేల్పులగోపాల్ విభారే న్యూస్. కర్నూల్ ప్రతినిధి కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ బిజెపి వేల్పులగోపాల్ మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు జనంగుండెల్లో నిలిచిన నాయకులలో ఒకడు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా ఉండే విధంగా అభివృద్ధి చేసిన వ్యక్తి కాదు ఒక శక్తి భారతదేశ ప్రధానమంత్రి శ్రీనరేంద్రమోడి మూడోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ మొదటిసారిగా పర్యటించనున్నారు ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం నగరంలో భారీ బహిరంగసభ రెండు లక్షల మందితో సభ ముందుగా శ్రీనరేంద్రమోడీ చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ పురందేశ్వరి గారితో రోడ్డు షో నిర్వహించిన అనంతరం సభలో ప్రసంగిస్తారు అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలలో శంకుస్థాపనలు చేసి ఆంధ్రప్రదేశ్ డోన్ నుండి తెలంగాణ మహబూబ్ నగర్ దాక రెండు లైన్ల రైలు మార్గాన్ని రెండు లక్షల కోట్ల రూపాయలతో ఆన్ లైన్ ద్వార శంకుస్థాపనలు చేసి జాతికి అంకితం చేయనున్నారు.

## చేనేత కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం..

### ఎన్ హెచ్ డీ సి వారి నూలు పాస్ పుస్తకాల పంపిణీ, విద్యుత్ చార్జీల రాయితీ గుర్తింపు పత్రాల ప్రదానం..



విభారే న్యూస్ జనవరి 08 ఎమ్మిగనూరు...బుధవారం రోజు పట్టణంలోని తేరుబజార్ నందు చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం వత్తాసు అందిస్తూ, నూలు పాస్ పుస్తకాలు విద్యుత్ చార్జీల రాయితీ గుర్తింపు పత్రాలను అందజేయడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు,అభివృద్ధి ఆర్థిక భద్రతను కలిగించేందుకు కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ అధికారులు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హ్యాండ్లూమ్స్ నాగరాజు అప్పాజీ ఏ డీ ఓ పెద్దయ్య చేనేత కార్మికులు,వార్డు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్ప్ లైన్ నంబర్ గోడ పత్రిక ఆవిష్కరణ..




విభారే న్యూస్ జనవరి 08 ఎమ్మిగనూరు..బనవాసి ఏపీ గురుకుల కళాశాలలో ఎమ్మిగనూరు సీడీపీవో ఎస్.సఫరున్నీసా బేగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భేటీ బచావో-భేటీ పడావో అత్యవసర ఉచిత హెల్ప్ లైన్ నంబర్లను పొందుపరచిన గోడ పత్రికను అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ కళ్యాణి చేతులు మీదుగా ఆవిష్కరించారు. అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ కళ్యాణి మాట్లాడుతూ.. భేటీ బచావో-భేటీ పడావో అత్యవసర ఉచిత హెల్ప్ లైన్లకు ఫోన్ చేయవచ్చున్నారు.

# అడవి బిడ్డలకు విద్యుత్ వెలుగులు

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 08-ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు వెలుగులు ప్రసాధించేందుకు, శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కోసం శ్రీశైలం బ్యాక్ వాటర్ లో ముంపుకు గురై జన్మభూమిపై మమకారంతో ఏట్లో గ్రామాలు మునిగిపోయిన ఏటి ఒడ్డున ( కృష్ణానది ఒడ్డున ) ఎత్తైన నల్లమల అరణ్యంలో రోడ్డు మార్గం లేకున్నా చిమ్మ చీకటి కమ్ముకున్నా ఏట్లో చేపలు పట్టుకొని వాటిని అమ్మి 1980 నుంచి చీకటి జీవనం కొనసాగిస్తున్న అడవి బిడ్డలకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశా జ్యోతిలా నిలబడ్డారు. నంద్యాల జిల్లా కేంద్రానికి 110 కిలోమీటర్లు దూరం, కృష్ణానది ఒడ్డున నల్లమల అరణ్యంలో క్రూర మృగాలు, విషసర్పాల మధ్య కనీసవసతులు కరువై జీవిస్తున్న అడవి బిడ్డలు ( గిరిజనతెగ ) చెంచులకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విద్యుత్ వెలుగులు అందించారు. నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలంలోని సిద్దేశ్వరం, జానాలగూడెం, బలపాలతిప్ప చెంచుగూడెంలకు తారురోడ్డు నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ. 4.40 కోట్లు మంజూరు చేయించారు. అడవిలో 7.10 కిలోమీటర్లు దూరం తారురోడ్డు నిర్మాణం, సంగమేశ్వరం నుంచి జానాలగూడెం వరకు 11 కిలోమీటర్ల దూరం రోడ్డు వెంట, గూడెంలలో అంతర్గతంగా వేసేందుకు 287 విద్యుత్ స్థంబాలు, 4 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు, చెంచు గూడెంలలో వీధిదీపాల





ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుంచి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిధులు మంజూరు చేయించారు. ప్రధాన మంత్రి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం ద్వారా మూడు చెంచుగూడెంలలో విద్యుత్ సరఫరా, గిరిజనుల ఇళ్లకు ఉచిత కరెంట్ కనెక్షన్, గూడెంలలో అంతర్గత వీధిదీపాల ఏర్పాటుకు మరో కోటి యాభై లక్షల రూపాయలు ఎంపీ శబరి మంజూరు చేయించారు.


# మద్దిలేటి స్వామి జీవిత చరిత్ర..


మద్దిలేటి స్వామి, అమ్మవారు



నంద్యాల జిల్లాలోని బేతంచెర్ల మద్దిలేటి స్వామి యొక్క చరిత్ర ఎంతో ప్రతిష్టమైనదని పూజారి పూజారి శర్మ శాస్త్రి తెలియజేశారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి, కదిరి లక్ష్మీనరసింహస్వామిగా పిలువబడుతుంది. నంద్యాల జిల్లాలోని బేతంచెర్ల మద్దిలేటి స్వామి యొక్క చరిత్ర ఎంతో ప్రతిష్టమైనదని పూజారి పూజారి శర్మ శాస్త్రి తెలియజేశారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి, కదిరి లక్ష్మీనరసింహస్వామిగా పిలువబడుతుంది. లక్ష్మీదేవి పాచికలు ఆడుతూ ఒకానొక సందర్భంగా లక్ష్మీదేవి ఆ పాచికలు ఆటలో గెలుపొందడంతో అక్కడ స్వామి వారిని అవహేళనగా మాట్లాడడంతో స్వామి వారు ఎరుమల కొండలకు రావడం జరుగుతుంది. వచ్చిన తర్వాత లక్ష్మీనరసింహస్వామికి ముఖ్య మిత్రుడు, యాగంటి ఈశ్వరుడు, యాగంటి ఈశ్వరి దగ్గరికి లక్ష్మీనరసింహస్వామి అత్యంత కోపంతో వస్తున్నటువంటి సందర్భంలో,యాగంటి ఈశ్వరుడు చూసి మా మిత్రుడు ఇంత కోపంతో ఎందుకు వస్తున్నాడని,భార్యాభర్తలు ఇద్దరు ఇంటి నుంచి బయటకు వచ్చి,మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి కోపాన్ని తగ్గించి, కాళ్లు కడుక్కోమని స్వామి వారికి నీరు ఇచ్చి శాంత పరచడం జరిగింది. ఎందుకు స్వామి ఇంత కోపంగా వచ్చారు మీ సమస్య ఏంటి అని లక్ష్మీ నరసింహ స్వామిని యాగంటి ఈశ్వరుడు అడిగి తెలుసుకున్నారు. నా భార్యతో చిన్న విషయంలో గొడవపడి నేను ఇక్కడికి వచ్చినాను. నేను ఎరమల కొండల్లో ఉందామని అనుకుంటున్నానని లక్ష్మీనరసింహ స్వామి తెలియజేశారు. యాగంటి ఈశ్వరుడు,పార్వతి దేవి ఇద్దరు కలిసి వచ్చి, ఎర్రమల కొండల్లో స్వామివారికి స్థలం కేటాయించి ఇక్కడ ప్రజలందరికీ దర్శనం ఇవ్వడం జరుగుతుంది. ఇక్కడ మద్దిలేటి వనం ఉండడంతో వాటన్నిటిని చూసి లక్ష్మీ నరసింహ స్వామి ఇక్కడే కొలువై ఉన్నాడు. యాగంటి ఈశ్వరుడు,లక్ష్మీనరసింహ స్వామితో,ఈ ఎర్రమల్ల కొండల్లో నువ్వు నిలువై ఉంటే భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఆనందంతో వారి కోరికలు మీ దగ్గరచేరువేస్తారనియాగంటిఈశ్వరుడు తెలియజేశారు. లక్ష్మీనరసింహస్వామి అవతారాన్ని ప్రజలు గుర్తుపట్టాలని, లక్ష్మీనరసింహస్వామి ఆజ్ఞగా,ఉడుము అవతారాన్ని, లక్ష్మీనరసింహస్వామిగా ప్రజలందరూ కొలుస్తారని యాగంటి ఈశ్వరుడు తెలిపాడు . అదేవిధంగా మోక్ష పదం అనే ధర్మరాజుకు,ఉడుము అవతారంలో దర్శనం ఇవ్వడం జరిగింది. అదే విధంగా,మోక్ష పదం రాజు, వారి బంటులచే ఉడుమును బంధించండి అదేదో కొత్త జంతువుల ఉంది అని మోక్షరాజు తెలిపారు, ఆ ఉడుము రాజుకు,బంటులకు కనపడకుండా, మొగిలి వనం అనే పుట్టలోకి వెళ్లిపోయింది, బటులు అందరు కలిసి ఆ పుట్టను విలికి తీసి చూసిన ఎలాంటి లాభం లేకుండా పోయింది. బటులు అందరూ నిరుత్సాహపడటం ,మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి,ఆ రాజుకు రాత్రి కలలో వచ్చి, రాజుకు పూర్తిగా వారి సమాచారం తెలియజేశారు. నాది కదిరి వంశము. కదిరి లక్ష్మీ నరసింహ స్వామిని నేను. ఎర్రమల కొండల్లో ఉండాలని నేను నిర్ణయించుకున్నానని, ఉదయం 10 గంటలకు వస్తే నేను ఆ ఫోటోలో మీకు దర్శనం ఇస్తానని, మేళా తాళాలతో నన్ను ఎరుమల కొండల్లో శిలువై ఉంచాలని కోరుతాడు.



## కిషోర వికాసం పై మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి చే మహిళలకు అవగాహన సదస్సు..



విభారే న్యూస్ జనవరి 08 ఎమ్మిగనూరు..కిషోర వికాసం కార్యక్రమం సీడీపీఓ ఆధ్వర్యంలో లో మునిసిపల్ కమిషనర్ కార్యాలయం నందు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ లకు మహిళా పోలీస్ లకు,సచివాలయ ఏ ఎన్ ఎం లకు ఒక రోజు కిషోరి వికాస శిక్షణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం నందు మునిసిపల్ కమిషనర్,ఎం ఈ ఓ, మెప్మా ఏపీఎం హాజరయ్యారు. అడపిల్లల చదువు గురించి. ఆత్మ సంరక్షణ గురించి, వివాహవయస్సు గురించి, ఆడపిల్లలు తీసుకోవలసిన ఆహార ఆరోగ్య విషయాల గురించి పొక్స్ యాక్ట్ గురించి. చెప్పడం జరిగినది. బాల్యవివాహాలు చేయడం వలన జరుగు నష్టాల గురించి. కిషోరి వికాసం తోనే మనో వికాసం జరుగుతుంది అని. పిల్లల హక్కుల గురించి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమం నందు కర్నూల్ జిల్లా నుంచి డిసిపిఓ-శారదా అవుట్ రీచ్ వర్కర్ సూపర్ వైజర్, మహిళా పోలీసులు మేప్మ, చైల్డ్ వెల్ఫేర్ అధికారిని శారద మేడం తదితరులు పాల్గొన్నారు..

## భూముల రీ-సర్వే మరోసారి

### ---రూరల్ తాసిల్దార్ శ్రీనివాసులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 08-గ్రామాల్లోఏపి రీ-సర్వే మరోసారి ప్రారంభం కానుందని రూరల్ తాసిల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గతంలో నంద్యాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో రీసర్వే పూర్తి అయిందన్నారు. గతంలో రూరల్ పరిధిలో రెండు గ్రామాల్లో ఏపీ రీ సర్వే చేయలేదన్నారు .కానాల. భీమవరంగ్రామాలయందుఏపీరీ-సర్వే చేయాలన్నారు. ఈనెల 20 వ తేదీ తర్వాత కానాల గ్రామంలో ఏపీ రీ - సర్వే మొదలు కానుందన్నారు. త్వరలోనే గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశిని ఘనంగా నిర్వహిస్తాం

### శ్రీ భగవత్ సేవా సమాజ్ కమిటీ




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 08-: ఈనెల 10వతేదీన శ్రీ కోదండ రామాలయం వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో వైకుంఠ ఏకాదశి పండగను ఘనంగా నిర్వహిస్తామని భగవత్ సేవా సమాజ్ కమిటీ సభ్యులు చెప్పారు. భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు కమిటీ సభ్యులు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఏకాదశి లో అత్యంత విశిష్ట మైనది వైకుంఠ ఏకాదశి అని అన్నారు. శుక్రవారం నాడు వెంకటేశ్వరుని సుగంధ ద్రవ్యాలతో విశేష అలంకరణ తో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడమైనది తెలిపారు. అలాగే 14 వతేదిన మహా రథోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసామని తెలిపారు .ఈ కార్యక్రమంలో భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సముద్రాల సూరయ్య. కమిటీ సభ్యులు పాల్గొన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190